షణ్ముఖ
SHANMUKHAVELUGU
APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 269 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 12 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 269 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 12 August 2024 PAGES : 8 PRICE : 5/-

# గవర్నర్ గిరిపై టీడీపీ నేతల కన్ను

- పార్టీలో నామినేటెడ్ పదవుల సందడి
- తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి అన్ని రకాల పదవులు భర్తీ చేస్తామని వెల్లడి
- పార్టీ కోసం పనిచేసిన నాయకులకు పెద్దపీట వేస్తామని హామీ
- మూడు పార్టీల కూటమి కావడంతో ఒకటికి రెండుసార్లు ఆలోచించి పదవులు కేటాయించాల్సి ఉంటుంది
- అయినా సరే తెలుగుదేశం పార్టీకి తొలి ప్రాధాన్యం అని చంద్రబాబు సంకేతాలు

**విజయవాడ**

తెలుగుదేశం పార్టీలో నామినేటెడ్ పదవుల సందడి ప్రారంభమైంది. ఇదే విషయాన్ని పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో చంద్రబాబు వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి అన్ని రకాల పదవులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. మూడు పార్టీల కూటమి కావడంతో ఒకటికి రెండుసార్లు ఆలోచించి పదవులు కేటాయించాల్సి ఉంటుంది. అయినా సరే తెలుగుదేశం పార్టీకి తొలి ప్రాధాన్యం అని చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. అయితే నామినేటెడ్ పదవులు విషయంలో గ్రామస్థాయి కార్యకర్త నుంచి మాజీ మంత్రుల వరకు కాచుకొని కూర్చున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన చాలామంది నేతలు ఉన్నారు. అవసరాలు రీత్యా వారు పక్కకు తప్పుకున్నారు. వారసులకు ఛాన్స్ ఇచ్చారు. అయినా సరే గౌరవప్రదమైన రిటైర్మెంట్ ను కోరుకుంటున్నారు. అటువంటి వారిలో పూసపాటి అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు లాంటి వారు ఉన్నారు. టిడిపి ఆవిర్భావం - మిగతా3లో






## జగన్ పేరును ఆయన అభిమానులే తొలగించారు

- అక్కడ జగన్ పేరును తొలగించిందే వైసీపీలోని ఆయన అభిమానులు: కొల్లు రవీంద్ర
- అంబేద్కర్ విగ్రహం వద్ద కేవలం ఆయన పేరే ఉండాలన్న రవీంద్ర
- జగన్ తన పేరును పెద్ద పెద్ద అక్షరాలతో రాయించుకున్నారని విమర్శ
- అంబేద్కర్ వద్ద జగన్ పేరును వైసీపీ నేతలే జీర్ణించుకోలేకపోయారన్న మంత్రి

# కర్నూలు జిల్లా ప్రజలను అప్రమత్తం చేయండి



## తుంగభద్ర' గేటు కొట్టుకుపోవడంపై సీఎం చంద్రబాబు ఆరా

**అమరావతి**

కర్ణాటకలో తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోవడంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆరా తీశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. నిర్వహణలో లేని పాత గేటు కొట్టుకుపోయిందని సీఎంకు సాయిప్రసాద్ తెలిపారు. తక్షణం ప్రాజెక్టు వద్దకు డిజైన్ టీమ్‌ను పంపాలని సీఎం సూచించారు. జలాశయంలో 6 మీటర్ల ఎత్తు వరకు నీరు ఉందని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. స్టాప్‌లాక్ అరేంజ్‌మెంట్ ద్వారా నీరు వధా కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు తుంగభద్ర డ్యామ్ అధికారులతో మాట్లాడాలని మంత్రి పయ్యావుల కేశవ్‌ను చంద్రబాబు ఆదేశించారు. తాత్కాలిక గేటు ఏర్పాటుపై డ్యామ్ అధికారులతో మాట్లాడాలన్నారు. తగిన సహకారం అందించాలని పయ్యావులకు సూచించారు. - మిగతా3లో



## ఆరు నెలల్లో సగంమంది జైలుకే...

- బీజేపీ, జేడీఎస్ నాయకులపై మంత్రి ప్రియాంక ఖర్గే
- మధ్యంతర నివేదికలపై పరిశీలన జరుపుతున్నాం
- కొన్ని రాష్ట్రాల గవర్నర్లు హోదాకు తగినట్టు వ్యవహరించడం లేదు
- కోర్టులు మందలించే పరిస్థితి ఏర్పడింది

# జగన్! బోత్ ఆర్ నాట్ సేమ్

- రైతులకు ఉచిత పంట బీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఉందని జగన్ ట్వీట్
- రైతులను ఆత్మహత్యలకు పురిగొల్పిన పాలన నీదంటూ జగన్‌పై ఆగ్రహం
- అన్నదాతలకు ఆపన్నహస్తం అందించే ప్రభుత్వం తమది అన్న అచ్చెన్నాయుడు



**అమరావతి**

:'అసమర్థ పాలనా విధానాలతో అన్నదాతలను ఆత్మహత్యల వైపు పురికొల్పిన నిర్లక్ష్య పాలన నీది... అదే అన్నదాతలకు ఆపన్నహస్తం అందిస్తూ విత్తనం నుండి మార్కెట్ వరకు ప్రతీ సమస్యకు పరిష్కారం చూపే ప్రభుత్వం మాది... బోత్ ఆర్ నాట్ సేమ్ జగన్ (%దీశ్రీష్ట ఖతీవ అశ్రీ ఝఎవ%)' అంటూ మంత్రి అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. రైతులకు ఉచిత పంట బీమా చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదం ఉందని జగన్ ట్వీట్ చేశారు. దీనిపై మంత్రి ఎక్స్ వేదికగా స్పందించారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ పాలనలోని - మిగతా3లో



## రాత్రికి, పగలుకు మధ్య.. నాసా షేర్‌చేసిన 'టెర్మినేటర్' చిత్రాలివి

- సూర్యకాంతి ప్రసరిస్తూ.. చీకట్లు వెనక్కిపోతున్న దృశ్యం

రోజూ రెండు సార్లు జరిగే ప్రక్రియ

అంతరిక్షానికి, భూమికి మధ్య కాంతులతో అద్భుత చిత్రాలు

# జగన్! బోత్ ఆర్ నాట్ సేమ్...

-మొదటిపేజీ తరువాయి

లోపాలను ఎత్తు చూపుతూ సెటైర్లు వేశారు. ఆదివారం నాడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో జగన్ పాలనను విమర్శిస్తూ మంత్రి అచ్చెన్నాయుడు పోస్ట్ చేశారు. 'అసమర్థ పాలనా విధానాలతో అన్నదాతలను ఆత్మహత్యల వైపు పురికొల్పిన నిర్లక్ష్య పాలన నీది జగన్.. అదే అన్నదాతలకు ఆపన్నహస్తం అందిస్తూ విత్తనం నుంచి మార్కెట్ వరకు ప్రతీ సమస్యకు పరిష్కారం చూపే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం మాది. %దీశ్రేష్ఠ ఖతీవ చీశే ఝఎవ%' అంటూ బాలయ్య సినిమాలోని పంచ్‌ను వేశారు. అచ్చెన్న ఏమన్నారంటే..

'రాష్ట్ర చరిత్రలోనే నీ పరిపాలనలో రైతులకు చీకటి రోజులు. సిద్ధం ఫ్లెక్సీలు మీద చూపించిన శ్రద్ధ ఏనాడైనా రైతుల మీద చూపించావా జగన్. రైతులకు పథకాలు నిలిపేసి.. నీ దిష్టిబొమ్మ వేసిన పాస్ పుస్తకాలు, సమాధి రాళ్ల లాంటి సర్వే రాళ్లు పంపించావు. కేవలం ఖరీఫ్‌లో మాత్రమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి, రబీకి ఏ నాడూ ఒక్క రూపాయి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించకుండా రైతులను నట్టేట ముంచిన నీచమైన చరిత్ర నీది జగన్. అసమర్థ, అరాచక పరిపాలనలో, అసత్య ఆరోపణల్లో నువ్వు ఒక వర్గానికి ఆదర్శం. అధికారంలో ఉన్నప్పుడు పరదాలు అడ్డు పెట్టుకొని పోలీసు బలగాల మధ్య తిరిగిన నువ్వు ఒక్కసారైనా రైతుల మధ్యకు వెళ్లి ఉంటే ఖచ్చితంగా నీకు దేహ శుద్ధి చేసి ఉండేవారు. పంటల బీమా, విత్తనాలు, ఎరువులు, రాయితీపై బిందు సేద్యం, రాయితీపై యంత్రపరికరాలు, ఉద్యాన పంటల రాయితీ.. వీటిలో ఒక్కటైనా రైతులకు అందించావా?



సిగ్గు లేకుండా రాష్ట్రం నుంచి పారిపోయి రాజకీయ డ్రామాలు మొదలు పెట్టావు.' 'అసెంబ్లీ సమావేశాలకు వస్తే నీ చేతకానితనం స్పష్టంగా నీకు తెలుస్తుంది. అన్నీ లెక్కలతో సహా వివరిస్తాం. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రూ. 2,384 కోట్ల బకాయిలు పెట్టావు. వ్యవసాయానికి తోడ్పాటు అందించే బిందు సేద్యం అమలు చేయకుండా కంపెనీలకు రూ. 1167 కోట్లు, ధాన్యం బకాయిలు రూ.1600 కోట్లు బకాయిలు పెట్టి అన్నదాతలను ఇబ్బందులు పెట్టావు. కౌలు రైతులకు, మత్స్యకారులను నీర్వీర్యం చేసే పనికిమాలిన చట్టాలు తెచ్చావు. ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి అసలు గిట్టుబాటు ధరే లేకుండా చేశావు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో రూ.3లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తే నువ్వు వచ్చి దాన్ని లక్షకి పరిమితం చేసావ్. రాష్ట్రంలో ఒక్కో రైతు నెత్తిన రూ 2.75 లక్షల అప్పు మోపిన నువ్వు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.' అంటూ జగన్‌పై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు మంత్రి అచ్చెన్నాయుడు.

'అధికారంలో ఉన్నప్పుడు పరదాలు అడ్డు పెట్టుకొని పోలీసు బలగాల మధ్య తిరిగిన నువ్వు ఒక్కసారైనా రైతుల మధ్యకు వెళ్లి ఉంటే ఖచ్చితంగా నీకు దేహశుద్ధి చేసి ఉండేవారు.. పంటల బీమా, విత్తనాలు, ఎరువులు, రాయితీపై బిందు సేద్యం, రాయితీపై యంత్ర పరికరాలు, ఉద్యాన పంటల రాయితీ.. వీటిలో ఒక్కటైనా రైతులకు అందించావా? సిగ్గు లేకుండా రాష్ట్రం నుంచి పారిపోయి రాజకీయ డ్రామాలు మొదలు పెట్టావు.. అసెంబ్లీ సమావేశాలకు వస్తే నీ చేతకానితనం స్పష్టంగా నీకు తెలుస్తుంది. అన్నీ లెక్కలతో సహా వివరిస్తాం.. వ్యవసాయ అనుబంధ రంగాల్లో 2,384 కోట్ల బకాయిలు పెట్టావు. వ్యవసాయానికి తోడ్పాటు అందించే బిందు సేద్యం అమలు చేయకుండా కంపెనీలకు 1167 కోట్ల, ధాన్యం బకాయిలు రూ.1600 కోట్లు పెట్టి అన్నదాతలను ఇబ్బందులు పెట్టావు.. కౌలు రైతులకు, మత్స్యకారులను నిర్వీర్యం చేసే పనికిమాలిన చట్టాలు తెచ్చావు.. ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి అసలు గిట్టుబాటు ధరే లేకుండా చేశావ'ని ట్వీట్‌లో పేర్కొన్నారు.చంద్రబాబు హయాంలో రూ.3 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తే జగన్ వచ్చి దానిని లక్షకి పరిమితం చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఒక్కో రైతు నెత్తిన రూ 2.75 లక్షల అప్పు మోపిన జగన్ ఇప్పుడు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక అభ్యర్థులకు కొత్త కష్టం

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చి రెండు నెలలు అయింది. అప్పుడే మరో ఎన్నిక వచ్చింది. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నిక. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నిక. వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ రాజీనామా చేసి వేరే పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. వైసీపీ కూడా ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది. అయితే స్థానిక సంస్థల ఓటర్లు అంతా తమ వారే కాబట్టి గెలిచి తీరుతామని ఎన్నికల బరిలో నిలవాల్సిందేనని జగన్ నిర్ణయించుకున్నారు. టీడీపీని ఢీకొట్టాలంటే సీనియర్ నేత అవసరమని బొత్స సత్యనారాయణ పేరు ఖరారు చేశారు. తానే స్వయంగా ఓటర్లను ఇంటికి పిలిపించుకుని మాట్లాడి.. పక్క చూపులు చూడవద్దని కోరుతున్నారు. అటు నుంచి అటు క్యాంపునకు తరలిస్తున్నారు. అయితే వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైనం చూసి ఆ పార్టీ ఓటర్లు ఆశలు పెంచుకుంటున్నారు. ఎంతిస్తారని ఆరా తీస్తున్నారు. పాడేరు, అరకు నియోజకవర్గాలకు చెందిన వైసీపీ స్థానిక ప్రతినిధులతో జగన్ బుధవారం సమావేశమయ్యారు. గురువారం మరో మూడు నియోజకవర్గాల వారితో సమావేశమ య్యారు. శుక్రవారం కూడా కొంత మంది స్థానిక సంస్థల ఓటర్లతో సమావేశం అయి.. వారికి తన సందేశం ఇస్తారు. తర్వాత అందర్నీ క్యాంపులకు తరలిస్తారు. తమకు ఆరు వందల మంది ఓటర్ల మద్దతు ఉందని.. టీడీపీ కూటమికి రెండు వందల యాభై మంది కూడా మద్దతు లేదని వైసీపీ వాదిస్తోంది. క్యాంపులకు తీసుకెళ్తారని ముందే తెలియడంతో వైసీపీ ఓటర్లు కుటుంబాలతో సహా వచ్చేశారు. అందర్నీ విహారయాత్రకు తీసుకెళ్లారు. నెలాఖరున పోలింగ్ జరిగే వరకూ వారిని వైసీపీ అధినాయకత్వం జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంది. వందల మందిని ఇలా విహారయాత్రకు తీసుకెళ్లి దాదాపుగా ఇరవై రోజుల పాటు చూసుకోవాల్సి ఉంటుంది. ఓటర్లే కాదు.. వారి కుటుంబసభ్యులు కూడా రావడంతో పెనుభారంగా మారుతోంది.గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేవి. గతంలో వైసీపీ తరపున వంశీకృష్ణ శ్రీనివాస్ ఏకగ్రీవంగానే ఎన్నికయ్యారు. అలా ఎన్నికలు జరిగితే స్థానిక సంస్థల ప్రతినిధులకు ఓటు వేసే అవకాశం ఉండదు. ఎవరూ ఓటు అడగరు. కానీ హోరాహోరీ పోరు సాగుతున్నప్పుడు మాత్రం వారికి లక్కీ చాన్స్ వచ్చినట్లే. ఎందుకంటే. స్థానిక సంస్థల్లో అత్యధిక మంది ఎంపీటీసీలు ఉంటారు. వారిలో ఆర్థికంగా స్థిరపడిన వారు తక్కువగానే ఉంటారు. ముఖ్యంగా అరకు, పాడేరు వంటి నియోజకవర్గాల్లో గిరిజన స్థానిక ప్రతినిధులు నిరుపేదలే ఉంటారు. వారందరూ.. ఓటుకు ఎంతో కొంత ఆశిస్తూ ఉంటారు. అదే పరిస్థితి వైసీపీ నేతలకు ఎదురవుతోంది. ఓటుకు ఎంతిస్తారంటారు .. అని తమను క్యాంపులకు తరలిస్తున్న పార్టీ నేతల్ని ప్రశ్నిస్తున్నారు. దీనికి ఏం సమాధానం చెప్పాలో వైసీపీ ముఖ్య నేతలకు అర్థం కావడం లేదు. చివరిలో చూద్దామని చెప్పి బస్సులు ఎక్కిస్తున్నారు. తమ ఓట్లు ఎంతో కీలకం కావడంతో.. దండిగా డబ్బులిస్తారని ఆశలు పెట్టుకుంటున్నారు. ఇంతా చేసి రెండు, మూడు లక్షలన్నా ఇవ్వకపోతే వారు అసంతృప్తికి గురయ్యే అవకాశం ఉంది. మరో వైపు టీడీపీ కూటమి అధికారంలో ఉంది. పెద్ద ఎత్తున స్థానిక నేతల్ని ఆకర్షిస్తున్నారు. వారు డబ్బులివ్వకపోయినా ప్రభుత్వంతో పనులుంటాయి. అందుకే ప్రభుత్వాన్ని కాదనలేని పరిస్థితి ఉంటుంది. ఓట్లేస్తారన్న నమ్మకం కూడా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో భారీగా ఖర్చు పెట్టుకోవడం మంచిదేనా అన్న భావనలో అభ్యర్థి బొత్స ఉన్నారు. అయితే ఈ ఎన్నికను జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కూటమిని ఓడించడం ద్వారా ప్రజా వ్యతిరేకత పెరిగిందని ఆయన చెప్పాలనుకుంటున్నారు. అందుకే ఖర్చుకు వెనకాడబోరని వైసీపీ వర్గాలంటున్నాయి.ఎంత మంది ఓటర్లు వైసీపీ క్యాంపునకు వెళ్లారో కానీ.. టీడీపీ కూటమి కూడా క్యాంపును నిర్వహిస్తోంది. సీఎం రమేష్ సహా ముఖ్యమైన నేతలంతా ఈ ఎన్నిక బాధ్యతను తీసుకున్నారు. పైగా అధికారం ఉంది. అందుకే వైసీపీ క్యాంపులోకి వెళ్లినా వారితో ఎలా ఓట్లు వేయించుకోవాలో తెలుసన్నట్లుగా వారు ఉన్నారు. విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో ఏం జరిగిందో చూశారుగా అని టీడీపీ నేతలు టీజ్ చేస్తున్నారు. దీంతో ఖర్చుకు ఖర్చు.. ఓటమికి ఓటమి మిగులుతుందా అని.. వైసీపీ నేతలు మథనపడే పరిస్థితి కనిపిస్తోంది.

# పీపీపీ మోడల్‌లో టోల్ గేట్స్



ంం రాష్ట్ర రహదారులపైన టోల్‌గేట్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం ఇక నుంచి పీపీపీ మోడల్‌లో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రజలపై భారాలు పడతాయని చర్చ జరుగుతోంది.అందులో భాగంగానే ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో రోడ్ల నిర్మాణంపై చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చర్చానీయాంశంగా మారింది. రాష్ట్ర రహదారులను కూడా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) మోడల్‌లో చేపట్టాలని నిర్ణయించారు.ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రిత్వ శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం ఇప్పటి వరకు జాతీయ రహదారులకే పరిమితం అయిన టోల్ టాక్స్, ఇప్పుడు రాష్ట్ర రహదారులకు కూడా వర్తిస్తుందని చర్చ జరుగుతోంది. ఇప్పటికే రోడ్డు ట్యాక్స్ పెరిగి, భరించలేని విధంగా ఉన్న నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర రాహదారులపై టోల్‌గేట్లు పెట్టి టోల్ ట్యాక్స్ వసూలు చేస్తే అదనపు భారమే అవుతుంది. దీనివల్ల ప్రజలపై భారాలు పడతాయని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి.రాష్ట్రంలో 8,500 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు, 12,653 కిలో మీటర్ల మేర రాష్ట్ర రహదారులు, 32,725 కిలో మీటర్ల మేర జిల్లా రహదారులు ఉన్నాయి. ఇప్పటికే 8,500 కిలో మీట్లర జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రయాణికులకు, వాహన యజమానులకు టోల్ ఛార్జీల భారం పడుతోంది. ఇప్పుడు 12,653 కిలో మీటర్ల మేర ఉన్న రాష్ట్ర రహదారులను పీపీపీ పద్ధతిలో చేపట్టి టోల్ వసూలు చేస్తే ప్రజలపై భారం అధికమవుతుంది.అయితే 12,653 కిలో మీటర్ల రాష్ట్ర రహదారులు కూడా పీపీపీ పద్ధతిలో చేపట్టి టోల్ వసూలు చేసేందుకు గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు 2016లోనే నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు రాష్ట్రంలో 31 రోడ్లను పీపీపీ పద్ధతిలో చేపట్టాలని కూడా ప్రభుత్వం నిర్ణయించేసింది. కానీ అప్పటికే కరెంటు ఛార్జీలు పెంపు, రాష్ట్రంలో ప్రత్యేక హోదా ఉద్యమంతో అదికాస్తా మధ్యలోనే ఆగిపోయింది.అయితే 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఓటమి చెంది, వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అది ఆగిపోయింది. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు నాటి నిర్ణయాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. గతంలో గుర్తించిన 31 రోడ్లలో 14 రోడ్లను 1,000 కిలో మీటర్ల పరిధిలో యుద్ధ ప్రాతిపదికన పీపీపీ మోడల్‌లో చేపట్టేందుకు కార్యచరణను రూపొందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.ఇప్పటికే రోడ్డు ట్యాక్స్ పెరిగడం వల్ల కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్ర రహదారులకు కూడా టోల్ ట్యాక్స్ వసూలు చేయడం దారుణమని ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని, లేకపోతే మిగతా ట్యాక్స్‌లన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర రహదారులపై టోల్ ఛార్జీలు వసూలు చేయాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ.శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. రోడ్లను అభివృద్ధి చేయడం, వాటిని సక్రమంగా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. ఇప్పటికే వాహనదారులకు లైఫ్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, డీజీల్, పెట్రోల్‌పై సెస్‌లు వేయడంతో భారం పెరుగుతోందని అన్నారు. ఈ ప్రతిపాదన రాష్ట్ర రవాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తుందని, రాష్ట్ర ప్రజలపై అదనపు భారం పడకుండా రాష్ట్ర రహదారులపై టోల్ ట్యాక్స్ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు.

## గవర్నర్ గిరిపై టీడీపీ నేతల కన్ను

-మొదటిపేజీ తరువాయి

నుంచి వీరు పని చేస్తున్నారు. చంద్రబాబుకు సమకాలీకులు. అత్యంత సన్నిహితమైన నాయకులు. చంద్రబాబుకు కావాల్సిన వారు కూడా. అయితేవీరికి రాజ్యసభ పదవులు కానీ.. అంతకుమించి పదవులు ఇస్తారని ప్రచారం జరుగుతోంది. వారు కూడా దానికోసమే ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. వీరికి చిన్నా చితకా పదవులు ఇస్తే తీసుకునే ఛాన్స్ లేదు. అది హుందాగా ఉండదు కూడా. అందుకే వీరి విషయంలో చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.అశోక్ గజపతిరాజు సీనియర్ నాయకుడు. విజయనగరం సంస్థానాధీశుడు. పార్టీ కోసం కష్టపడ్డారు. చంద్రబాబు వెన్నంట నడిచారు. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. ఈసారి ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తన కుమార్తెకు అసెంబ్లీకి పంపించారు. అయితే అశోక్ గజపతి రాజుకు టీటీడీ చైర్మన్ పదవిని ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అందుకు ఆయన సున్నితంగానే తిరస్కరించినట్లు సమాచారం. ఆయన మనసు గవర్నర్ పదవి పై ఉన్నట్లు తెలుస్తోంది.ఆ పదవితోనే తాను రాజకీయాలనుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అశోక్ చెబుతున్నట్లు సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.యనమల రామకృష్ణుడు సైతం చంద్రబాబుకు అత్యంత సన్నిహిత నేత. ఆర్థిక శాఖ మంత్రిగా, శాసనసభ స్పీకర్ గా సేవలందించారు. టిడిపి క్లిష్ట సమయంలో ట్రబుల్ షూటర్ గా పని చేశారు. అందుకే ఆయన సైతం తనకు మంచి పదవి కావాలని కోరుకుంటున్నారు. అప్పుడే హుందాగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెబుతున్నారు. అయితే చంద్రబాబు ఆయనకు రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. కానీ రామకృష్ణుడు మాత్రం పెద్దగా ఆసక్తి చూపలేదని సమాచారం. జాతీయ రాజకీయాలకంటే గవర్నర్ గిరి కావాలని కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీది కీలక పాత్ర. ఆ పార్టీకి ఉన్న 16 పార్లమెంట్ స్థానాలతోనే ఎన్డీఏ నిలబడింది. అందుకే తెలుగుదేశం పార్టీకి కేంద్రంలో ప్రాధాన్యం దక్కుతోంది. ఈ నేపథ్యంలోనే తెలుగుదేశం పార్టీకి ఒక గవర్నర్ పోస్ట్ వచ్చే అవకాశం ఉంది. దానికోసమే ఈ ఇద్దరు నేతలు పోటీ పడుతున్నారు. అయితే ఇద్దరూ కావాల్సినవారు, ఆపై సన్నిహితులు కావడంతో చంద్రబాబు ఎవరి వైపు మొగ్గు చూపుతారో తెలియాలి.

## కర్నూలు జిల్లా ప్రజలను అప్రమత్తం చేయండి

-మొదటిపేజీ తరువాయి

తాత్కాలిక స్టాప్‌లాక్ గేటు ఏర్పాటుకు ఇబ్బందులున్నాయని పయ్యావుల కేశవ్ తెలిపారు. పాత డిజైన్ కావడం వల్ల స్టాప్‌లాక్ గేట్ ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉందన్నారు. సీఎం ఆదేశాలతో ఘటనాస్థలికి ఇంజినీర్ల బృందాన్ని పంపామని, సెంట్రల్ డిజైన్ కమిషనర్ వెళ్లారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. కౌతాలం, కోస్గి, మంత్రాలయం, నందవరం ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల ప్రాజెక్టుల అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

## జగన్ పేరును ఆయన అభిమానులే తొలగించారు

అంబేద్కర్ స్మృతి వనంలో మాజీ సీఎం జగన్ పేరును వైసీపీలోని ఆయన అభిమానులే తొలగించారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్మృతి వనంలో మాజీ సీఎం పేరు తొలగింపుపై వైసీపీ నేతల విమర్శల నేపథ్యంలో ఆయన స్పందించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద కేవలం ఆయన పేరే ఉండాలన్నారు. కానీ జగన్ తన పేరును పెద్ద పెద్ద అక్షరాలతో రాయించుకున్నారని విమర్శించారు. దీనిని జీర్ణించుకోలేక ఆ పార్టీలోని వైసీపీ అభిమానులే తమ పార్టీ అధినేత పేరును తొలగించినట్లు చెప్పారు. మచిలీపట్నం గిలకలదిండిలోని షిప్పింగ్ హార్బర్ పనులను కేంద్ర పర్యావరణ, మత్స్య శాఖ అధికారుల బృందం పరిశీలించింది. సముద్ర తీర ప్రాంతంలో ఆక్వా, మత్స్య పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను కొల్లు రవీంద్ర... అధికారులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఏపీలో దాదాపు 970 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం ఉందన్నారు. మెరైన్ ఫిషింగ్‌లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. వేటలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. మత్స్యకారులు, ఆక్వారంగ అభివృద్ధి కోసం మచిలీపట్నంలో ఆక్వా, మెరైన్ ఫిషింగ్ వర్సిటీని స్థాపించాలని కేంద్ర బృందాన్ని కోరామన్నారు. ఎన్నో చేప జాతులు అంతరించిపోతున్నాయని, కొత్త జాతులను ఆవిష్కరించాలన్నారు. మడ అడవుల ప్రాధాన్యత తెలియక వాటిని నరికివేస్తున్నారన్నారు. సాగరమాల పేరుతో సముద్ర తీర ప్రాంతానికి సమీపంలో జాతీయ రహదారి నిర్మాణం చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. త్వరలో కేంద్ర రైల్వే శాఖామంత్రిని కలిసి మచిలీపట్నం రేపల్లె రైలు మార్గం కలిపేలా సహకరించాలని కోరుతామన్నారు. గత ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్ నిర్మాణ అంచనాలు పెంచి లబ్ధి పొందారని ఆరోపించారు. కానీ నిర్మాణాలు మాత్రం ముందుకు సాగలేదన్నారు.

## నందికొట్కూరులో సిద్ధార్థరెడ్డికి చెక్...



**కర్నూలు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హవాకు టీడీపీ పూర్తి స్థాయిలో చెక్ పెడుతోంది. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో పసుపు జెండా ఎగిరింది. ఇప్పుడు మున్సిపాలిటీ లో పాగా వేసేందుకు సిద్దమైంది. అందులో భాగంగా మున్సిపాలిటీ లో ఉన్న కౌన్సిలర్లు ను తన వైపు తిప్పుకుంది. మున్సిపాలిటీపై పసుపు జెండా ను ఎగుర వేసేందుకు సిద్దమైంది. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిది. 13 జిల్లాలుగా ఉన్న రాష్ట్రంలో కేవలం రెండు మున్సిపాలిటీ ల్లో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. ఎన్నికల తర్వాత ఈ లెక్కలు మారుతున్నాయి. నంద్యాల జిల్లా నందికొట్కూరులో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ ఖాతాలో ఉన్న నందికొట్కూరు పురపాలక ను ప్రస్తుతం టీడీపీ కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. రెండు మూడు నెలల్లో క్రితం మున్సిపాలిటీలో మెజార్టీ కౌన్సిలర్లు వైసిపి కి గుడ్ బై చెప్పి సైకిల్ ఎక్కారు. మూడేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఏకపక్షంగా మున్సిపాలిటీలను చేజిక్కించుకుంది. అధికారంలోకి కూటమి రావడంతో ఇపుడు టీడీపీ నేతలు పట్టు సాధించుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో మొత్తం 29 వార్డులు ఉండగా వైసీపీ 21,ఇండిపెండెంట్ 7 టిడిపి 1 గా గెలుపొందారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి శాప్ ఛైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కనుసన్నల్లోనే పురపాలక సంఘం నడిచేది. అక్కడ ఎమ్మెల్యేగా ఎవరున్నా కూడా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హవా నడిచేది. అయితే వైసీపీ అధికారం కోల్పోవడం... టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు జంప్ జిలానిలు అయ్యారు. ప్రధానంగా బైరెడ్డి సిద్దార్థ రెడ్డి వర్గంగా ఉన్న మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో సహా కొంత మంది కౌన్సిలర్లు వైసీపీని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు. మరి కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో సైకిల్ ఎక్కారు. దింతో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వర్గం పూర్తిగా టీడీపీలో చేరిపోయినట్లయిందినంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా గెలుపొందాలన్న సిద్ధార్థ రెడ్డి ఆశీస్సులు కచ్చితంగా కావాల్సిందే. ఎమ్మెల్యే అయినప్పటికీ సిద్ధార్థ రెడ్డి చెప్పిందే అక్కడ నడుస్తుంది అనటంలో అతిగా శక్తి లేదు. మున్ముందు కూడా సిద్ధార్థ రెడ్డి వర్గాన్ని బలహీన పరిచి నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌ను బలపర్చడానికి టీడీపీ నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

## అందుకు నిదర్శనం మోహన్ బాబు

### ఉన్నత ఆలోచనలతోనే అద్భుతమైన విజయాలు సాధిస్తారు

### తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఆగస్టు 11)**

టీం స్పిరిట్‌తో మనం ఎంత మందిని ముందుకు తీసుకుపోగలుగుతున్నాం అన్న ఆలోచన ఉన్నతంగా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ అద్భుత విజయాలు సాధిస్తారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన తిరుపతిలోని శ్రీ సాయినాథ్ నగర్‌లో ఏర్పాటు చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలు అందించారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఇంతకాలం తల్లిదండ్రులు ఆర్థికంగా సపోర్ట్ చేయడంతో మీ విద్యాభ్యాసం కొనసాగింది. ఇక నుంచి మీ జీవితంలో కొత్త అధ్యాయాలు ప్రారంభమవుతాయి. మీ మీద తల్లిదండ్రులు మా అందరి కోరిక మేరకు జాతి భవిష్యత్తుకు గొప్పగా ఉపయోగపడాలి మీరు విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. మీరు సాధించిన సర్టిఫికెట్లతో ఏ స్థానంలో ఉన్న మీతో పాటు పదిమందికి ఉపయోగపడేలా మీ జీవితం ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఒక్కడిగా బతకడం గొప్ప విషయం కాదు మనం బతుకుతూ 10 మందిని బతికించడం చాలా గొప్ప విషయం అన్నారు. పోటీ ప్రపంచంలో ఎదుటివారిని ఓడించడం కష్టమైన పని కాదు... ఎదుటివారిని ఓడించి గెలవడం ఒకటే ముఖ్యం కాదు. ఎదుటివారి మనసు గెలవడం ముఖ్యం మనం ఎంతమంది ఎదుటివారి మనసు గెలుస్తున్నామన్నారు. టీం స్పిరిట్ తో మనం ఎంతమందిని ముందుకు తీసుకుపోగలుగుతున్నాం అన్న ఆలోచన మీకు అద్భుత విజయాలను సాధించి పెడుతుందని హితబోధ చేశారు. మీతో పాటు పనిచేసే, మీ కింద పనిచేసే వారు సరైన మార్గాల్లో నడిపిస్తూ వాళ్ల గెలుపునకు ఇచ్చే సూచనలు మీ గెలుపునకు దోహదం చేయడమే కాదు వారి గెలుపులో మీ గెలుపు తోడ్పడుతుంది అని భావిస్తే గొప్ప విజయాలు సాధిస్తారని తెలిపారు. మోహన్‌బాబు యూనివర్సిటీని మొదటిసారి సందర్శించాను. ఇప్పటి వరకు వినడమే కానీ చూడలేదు.







అద్భుతంగా ఒక మానస సరోవరంలా ఉంది. నైతిక విధానం ఎలా ఉండాలో ప్రతి విద్యార్థికి విద్యాబోధనలో భాగంగా చేయడం అభినందనీయం. ప్రొఫెసర్ కి, టీచర్ కి విద్యార్థికి మధ్య పర్సనల్ బ్యాండేజ్ లేకుండా పోతున్న సమయంలో ఇక్కడ అందించేది కేవలం పర్సనల్ బ్యాండేజ్ అని తెలుసుకొని సంతోషిస్తున్నాను.

భారతీయ సంస్కృతిలోని గురుకులాల బాండేజ్ విధానం ఉన్న యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవానికి నేను ముఖ్య అతిథిగా రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఎన్ని విజయాలు సాధించిన గతాన్ని మర్చిపోకుండా వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకుంటూ మోహన్ బాబు ముందుకు వెళ్తున్నారు. భారత రాజ్యాంగంలోని సమానత్వం, సౌభ్రాతృత్వం అంశాలను ముందుకు తీసుకుపోయేందుకు మోహన్‌బాబు ప్రయత్నిస్తున్నారని (తరువాయి 4లో...)

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

### జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్ రిజర్వ్ విభాగాలను పరిశీలించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 11)**

ఒంగోలు నందు జిల్లా ఆర్మ్ రిజర్వ్ పోలీస్ కార్యాలయం ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తనిఖీ చేసి కార్యాలయంలో వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది వివరాలు పరిశీలించారు. ఈ క్రమంలో పరేడ్ గ్రౌండ్, ఏఆర్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం, ఆయుధ గారంలో ఉన్న ఆయుధ సంపత్తి, మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగం, వ్యాయామశాల, సిబ్బంది బ్యారాక్, గార్డ్ రూంలు తదితర విభాగాలను పరిశీలించి, విభాగాల రికార్డులు నిర్వహణపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తుం డాలని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను ఎప్పటికప్పుడు సమర్పించాలని వాహన నిర్వహణ, పనితీరు, కేటాయింపు పట్ల శ్రద్ధ వహించాలని, ముమ్మందు కూడా వాహనాలను జాగ్రత్తగా (తరువాయి 4లో...)





# ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు



### వాసన వస్తున్నా..విక్రయిస్తున్న నిర్వాహకులు

### పట్టించుకోని ఆహార భద్రత అధికారులు

**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 11)**

ప్రజల ఆరోగ్య భద్రత, సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని (తరువాయి 4లో...)

# ఆర్యవైశ్యులు ఐక్యంగా ముందుకు పోవాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 11)**

ఆర్యవైశ్యులు ఐక్యంగా ముందుకు వెళ్లాలని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పిలుపునిచ్చారు. ఒంగోలు ఎంహెచ్ఆర్ కళ్యాణ మండపం నందు ఆదివారం ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కోట హనుమంతరావు వారి కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌తో కలిసి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు వారి ధర్మపత్ని ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఏ కార్యక్రమం మొదలు పెట్టినా ఐక్యంగా (తరువాయి 4లో...)



# నూతన కార్యవర్గంలో పొదిలికి రెండు పదవులు



### కార్యదర్శిగా సామి రాజా, అధికార ప్రతినిధిగా ఒగ్గు వెంకట రామయ్యలు ప్రమాణస్వీకారం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 11)**

జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఆదివారం అట్టహాసంగా ఒంగోలులోని ఎంహెచ్ఆర్ కళ్యాణమండపంలో ప్రమాణస్వీకారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్ ప్రోద్భలంతో పొదిలి పట్టణానికి చెందిన సామి రాజా, (తరువాయి 4లో...)

# పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

అభినందించారు. జీవితంలో అనేక రంగాల్లో నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి అనుకునే వారికి మోహన్ బాబు జీవితం యూని వర్సిటీ లాంటిది అన్నారు. 25శాతం మంది విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్స్ ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని మోహన్ బాబు గారు మొదటి నుంచి పెట్టుకుని ముందుకు తీసుకు పోవడం అభినందనీయం అన్నారు. సినీ, విద్యా రంగాల్లో ఆయన సామాజిక బాధ్యతను గొప్పగా నిర్వహిస్తున్నారని తెలిపారు. విలన్ గా, కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అన్ని విభాగాల్లో సీనియర్ ఎన్టీఆర్ తర్వాత నటుడిగా అంత గొప్ప పేరు మోహన్ బాబు సాధించారని గుర్తు చేశారు. సినీ ఇండస్ట్రీలో బిజీగా ఉన్నప్పటికీ దానికి పూర్తిగా భిన్నమైన విద్యా వ్యవస్థను ఎంపిక చేసుకొని పాఠశాల నుంచి యూనివర్సిటీ వరకు అభివృద్ధి చేసి సాధించడం ద్వారా సినీ నటుడు మోహన్‌బాబు మనందరికీ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పీఈటిగా జీవితాన్ని మొదలుపెట్టి మోహన్ బాబు పద్మశ్రీ స్థాయికి ఎదగడం వెనుక గొప్ప కృషి దాగి ఉందని అన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి



పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పలు ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బీమా నాయక్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

చూసుకోవాలని ఎంటి సెక్షన్ సిబ్బందిని ఆదేశించారు. ఆయుధాగారంలో గల వివిధ ఆయుధాలను ఎల్లప్పుడు శు భ్రంగా ఉంచుకోవాలని, బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలన్నారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. సిబ్బంది విరామ సమయంలో విశ్రాంతి తీసుకో వడానికి విశ్రాంతి తీసుకోవడానికి బ్యారక్‌ను, పరిసరాలను ఎప్పటికప్పుడు



# ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు

హెచ్చరిస్తున్నా క్షేత్ర స్థాయిలో యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. జిల్లా పరిధిలోని 16వ నంబర్ జాతీయ రహదారి పక్కన టంగుటూరు సింగరాయకొండ మధ్యలో నిర్వహిస్తున్న దాబాలలో నాసిరకం ఆహార పదార్థాలు ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుకుంటున్నాయి. దాబాలలో ప్రజలకు



విక్రయించే తినుబండారాలు ప్రత్యేకంగా లడ్డు వంటి తీపి పదార్థాలు వాసన, పిలుపు రావడంతో వినియోగ దారులు ఆందోళన చెందుతున్నారు. వాసన వస్తున్న లడ్డు గురించి నిర్వాహకులను ప్రశ్నిస్తే దానికి తగిన సమాధానం చెప్పక పోగా మీకు కావాలంటే తీసుకోండి లేదంటే ఎవరికి ఫిర్యాదు చేస్తారో చేసుకోండి అని బెదిరించడం బాధ కలిగిస్తుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఆహార తనిఖీ అధికారులు ఇలాంటి అనారోగ్య కరమైన ఆహార పదార్థాలు విక్రయించే దాబాలపై చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్య భద్రత కల్పించాలని వియోగదారులు కోరుతున్నారు.

# ఆర్యవైశ్యులు ఐక్యంగా ముందుకు పోవాలి







ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యులు అంటే సేవా భావం కలవారని అటువంటి ఆర్యవైశ్యులు రాజకీయంగా కూడా ఎదగాలని అన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట హనుమంతరావుకి వారి కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్యులకు మరిన్ని సేవలు అందించాలని రాఘవరావు వారిని కోరారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘానికి తన సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని రాఘవరావు అన్నారు. అనంతరం రాఘవరావు దంపతులను గజమాలతో ఘనంగా సన్మానించి మెమంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బారాయుడు, మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి భాస్కర్, ఇతర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గంలో పొదిలికి రెండు పదవులు



ఒగ్గు వెంకట రామయ్యలకు పదవులు దక్కాయి. కార్యదర్శిగా సామి రాజా, అధికార ప్రతినిధిగా ఒగ్గు వెంకట రామయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందజేస్తామన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం గునుపూడి భాస్కర్‌తో సహా పలువురు ఆర్యవైశ్యులు వారిరువురుని శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి చిరంజీవి, వేమా కృష్ణ, మేడా అనంత శ్రీనివాసరావు, సోమిశెట్టి శ్రీదేవి, చెంచు నారాయణ, రాజా, కోటి తదితరులు పొదిలి పట్టణం నుంచి పెద్ద ఎత్తున ప్రమాణస్వీకారానికి హాజరై నూతన కమిటీకి అభినందనలు తెలియజేశారు.











# శ్రీహర్షణీలో ఘనంగా ప్రారంభమైన క్రీడా సంబరాలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 11)

శ్రీ హర్షిణి జూనియర్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా సంబరాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ క్రీడా సంబరాలు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా సంబరాలను సంస్థ చైర్మన్ గోరంట్ల రవికుమార్ ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యతో పాటు, క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థిని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఆయన తెలియజేశారు. అందుకే ఇంటర్మీడియట్ కళాశాలను 13 ఎకరాల సువిశాల ప్రాంగణంలో సొంత భవనాలలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిర్మించడం జరిగింది అని తెలిపారు. ఈ క్రీడా సంబరాలలో భాగంగా ఆదివారం బాలికలకు ఖోఖో, టగ్ ఆఫ్ వార్, టెన్నికైట్, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థినులను అభినందించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గోరంట్ల కవిత మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు ఓటములను సమదృష్టితో స్వీకరించినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు అని తెలిపారు. ఈ క్రీడా పోటీలను మొత్తం జిలాని భాషా ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు మాదాసు వినోద్, డేవిడ్, ఆనంద్, రవి, రామారావు , నవీన్, సంజయ్, శ్రీహరి, రామారావు ఆధ్వర్యంలో ఎంతో క్రమశిక్షణగా జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ శివకోటిరెడ్డి, ఆర్కిడ్స్ స్కూలు కరస్పాండెంట్ అజయ్ కుమార్, శివారెడ్డి, కళాశాల డీన్ దాది ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రమేష్, కరణం నారాయణ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ సూర్యతేజ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 11)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్య తేజ ఆకాంక్షించారు. ఈ నెల 12వ తేదీ సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్‌లో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్‌ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

## పడకేసిన పారిశుద్ధ్యం



(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, ఆగస్టు 11)

మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఈ మధ్య కాలంలో వర్షాలు పడటంతో గ్రామలలో మురికి నీటి నిల్వలు పెరిగి పోవడంతో వాటిపై దోమలు అతిగా ప్రబలడంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. దీంతో పెద్దలకు, చిన్న పిల్లలకు మలేరియా, డెంగీ జ్వరాలు, ఇతర వ్యాధులు రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. పల్లెటూర్లలో వీధులలో, సైడ్ కాలువలలో మురుగు నీరు చేరి దుర్వాసన రావడంతో గ్రామ ప్రజలు వీధులలో నడవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యదర్శులను వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించమంటే మాకు పైనుంచి బిల్లులు రావడం లేదు మేము ఎక్కడి నుంచి తెచ్చి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అని అంటున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోయిన చలినట్లు బిల్లులు పెట్టుకొని లక్షలు దోచేసుకుంటున్నారు ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలు చెప్పు విషయం మా గ్రామంలో ఈ మధ్యకాలంలో వర్షాలు పడ్డాయి కానీ బ్లీచింగ్ చల్ల లేదు అని చెబుతున్నారు. పై అధికారులు గ్రామాలలో ప్రజలను విచారించి గ్రామ పంచాయతీ కార్యదర్శులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఆనం

### పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్



(షణ్ముఖ వెలుగు, వెలగపూడి, ఆగస్టు 11)

వెలగపూడి సచివాలయం లోని రెండో బిల్డింగ్‌లో గల ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఛాంబర్‌లో మరమ్మతులు పూర్తి కావడంతో ఆ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 160 దేవాలయాల పునర్నిర్మాణ ఫైల్ పై తొలి సంతకం చేశారు. కార్యక్రమంలో అబ్దుల్ జలీల్, ఆనం రామనారాయణరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 11)

ఢిల్లీలో జరిగే 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లాలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నుంచి ఇద్దరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపికైనట్లు సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర అల్లం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉపకులపతి ఇంచార్జి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు, ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులలో మనోవికాసాన్ని, నాయకత్వపు లక్షణాల్ని పెంపొందిం చడానికి ఒక మంచి ప్లాట్‌ఫాంగా ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి 20 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపిక కాగా వారిలో ఇద్దరు విశ్వవిద్యాలయం నుంచి ఉండటం ఆనందం వ్యక్తపరిచారు. భారత ప్రభుత్వం తొలిసారిగా స్వాతంత్ర వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించడానికి ఒక అద్భుతమైన అవకాశాని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కల్పించడం సంతోషదాయక మన్నారు. విశ్వ విద్యాలయం పరిధిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కలిగి ఉన్న ప్రతి కళాశాల విద్యార్థులను ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజా భివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేటట్లు ప్రోత్సహిం చాలని కోరారు.

వాలంటీర్లు ఈ జిల్లా , విశ్వవిద్యాలయం పేరు ప్రతిష్టలను రాష్ట్ర, దేశస్థాయిలో నిలబెట్టాలని కోరారు. ఎంపికైన వీఎస్ యూ కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, యుగంధర్ రెడ్డి, ఇండ్ల లవకుమార్ రెడ్లను రిజిస్ట్రార్, డాక్టర్ కే. సునీత కుమారి, ప్రిన్సిపాల్ ఆచార్య వీహెచ్ విజయ, సమన్వయ కర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కే. విద్యా ప్రభాకర్, డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మృతవీరుల సంస్మరణ సభ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 11)

అంబేద్కర్ ఆశయ సమాజ్ ఆధ్వర్యంలో ఎస్ఎన్‌పాడు మండలం, పేర్నమిట్టలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల మృతవీరుల సంస్మరణ సభ జరిగింది. కార్య క్రమానికి అంబేద్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులు దండేల. కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాల యువసేన వ్యవస్థాపకులు, దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ.. 1997ఆగస్టు 11న ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలలు చేపట్టిన సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని చట్ట ప్రకారం నిర్వహిస్తుండగా, ఎటువంటి ముందు ఆదేశాలు లేకుండా పోలీసులు జరిపిన పాశవిక లాఠీ ఛార్జ్ వలన ఎందరో మాలలు క్షతగాత్రులయ్యారు.

ఇద్దరు మాల ముద్దు బిడ్డలు ఉమ్మడి ప్రకాశంజిల్లా లోని దగ్గుబాడు నివాసి అయిన గోపతోటి నారాయణ, అమలాపురం నివాసి పోనంకి శేషయ్యలు ప్రాణాలు కోల్పోయి అమరులయ్యారని అన్నారు. మాల మృతవీరుల ఆశయాలు నెరవేర్చే దిశగా మాలలు ముందుకు సాగాలని ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను కాపాడుకొనడానికి జరుగుతున్న పోరాటంలో మాల సంఘాల నాయకులు కార్యకర్తలు మాల మేధావులు, మాల విద్యార్థులు, మాల స్త్రీలు పాల్గొని తమ హక్కులను కాపాడు కోవాలని,అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పేర్నమిట్ట అంబేద్కర్ యూత్ నూకతోటి మధు, టైలర్ గోపి, వివరం విష్ణు, నూకథోటి.పాపారావు కైలా అనీల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా పాల్గొన్న గిరిజన బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు మృత వీరులకు నివాళులు జోహార్లు అర్పించారు.

## 17న నెల్లూరుకు భారత ఉపరాష్ట్రపతి రాక

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 11)

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ నెల 17వ తేదీన నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ప్రకటనలో తెలిపారు.17 వ తేదీ ఉదయం 8:35 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 9:40 గంటలకు రేణిగుంట విమానాశ్రయంకు చేరుకుంటారని, అక్కడి నుండి 9:50 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బయలుదేరి 10:30 గంటలకు నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారన్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా 10:50 గంటలకు వెంకటాచలంలోని అక్షర విద్యాలయంనకు చేరుకుని అక్షర విద్యాలయం, స్వర్ణ భారత్ ట్రస్ట్‌లలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2.55 గంటలకు తిరిగి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం వెళ్తారని వివరించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ప్రాజెక్టుల స్థితి పై పార్లమెంటులో ఎంపీ మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 11)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై ప్రభుత్వం జరిపిన సర్వే, ప్రాజెక్టులు, నిధులు మరియు క్రొత్త ప్రాజెక్టులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, సాంకేతిక సమాచార శాఖ మంత్రి, అశ్విని వైశ్నవ్ సమాధానమిచ్చారు. రైల్వే ప్రాజెక్టుల పరిధి పలు రాష్ట్రాల సరిహద్దుల గుండా వెళ్తాయి. కావున రాష్ట్రాల వారీగా కాక రైల్వే జోనళ్ళ ప్రకారం సర్వేలు, మంజూరులు నిర్మాణాలు జరుగునని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 17 నూతన, 24 డబ్లింగ్, రెట్టింపు రైల్వే ప్రాజెక్టులు రూ.73,743 కోట్ల ఖర్చుతో 5,329 కి.మీ. మేర నిర్మాణ పనులు పలు దశలలో వున్నాయని, 2024 మార్చ్ నాటికి రూ.24,156 కోట్లతో 1,006 కి.మీ. నిర్మించి అప్పగించడం జరిగిందని తెలిపారు. గతి శక్తి ప్లాన్ క్రింద గత 4 సంవత్సరాలలో మంజూరుకాబడిన 9 క్రొత్త లైన్లు , 29 డబ్లింగ్, రెట్టింపు రైల్వే ప్రాజెక్టుల సర్వేలు పలు దశలలో ఉన్నాయని, అనుసంధానం, భద్రత, మౌలికవసతులు అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు దోహదపడునని, ఆంధ్రప్రదేశ్ లో రైల్వే ప్రాజెక్టులకు



2009 -2014 వరకు బడ్జటులో రూ.886 కోట్లు కేటాయించగా, 2023-24 బడ్జటులో రూ.8,406 కోట్లు, 2024-25 బడ్జటులో రూ. 9,151 కోట్లు కేటాయింపులు జరిగాయని, 2009 నుండి 2014 వరకు 363కి.మీ, 2014 నుండి 2024 వరకు 1,510కి.మీ లైన్ల పనులు ప్రారంభించబడ్డాయని తెలిపారు. ఈ మధ్య ప్రారంభించిన అమ్రిత్ భారత్ స్టేషన్ పథకం వలన ఎన్నిక కాబడిన స్టేషన్లలో అన్ని సౌకర్యాలు ఏర్పాటగునని, రాష్ట్రంలో 73 స్టేషన్లు ఎన్నికయ్యాయని, అందులో ప్రకాశం జిల్లాలో ఒంగోలు, సింగరాయకొండ, గిద్దలూరు, దొనకొండ, కంభం, మార్కాపురం రోడ్డు వున్నాయని తెలిపారు. రైల్వే ప్రాజెక్టులు పూర్తి అనేది ఆ ప్రాంతాలలో త్వరితగతిన భూసేకరణ, భౌగోళిక పరిస్థితులు, అటవీ అనుమతులు, భాగస్వామ్య ఖర్చు విడు దల, శాంతి భద్రతల పరిస్థితి ఉల్లంగించే వినియోగాల మార్పు మొదలగు కారణాలని, ప్రాజెక్టుల సత్వర పూర్తికి రాష్ట్రాలు, వివిధ శాఖలతో సంప్రతింపులు, ప్రాధాన్యతా పనులకు నిధుల కేటాయింపు తదితర చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నదని కేంద్ర రైల్వే మంత్రి తెలిపారు.

# జూదాలు ఆడుతున్న వారి నడ్డి విడుస్తున్న ఎస్ఐ

## జూదం ఆడే విషయంలో ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు ఎస్ఐ బసవరాజు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగస్టు 11)

జూదాలు ఆడేవారు ఎంతటి వారైనా సరే నాయకులైనా సరే ఉపేక్షించే పరిస్థితి లేదని ఎస్ఐ బసవరాజు స్పష్టం చేశారు. మద్రిపూడి వైఎస్ఆర్ కాలనీలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించారు. వీరి వద్ద నుంచి రూ.3640లతో పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మరిప్పుడు ఎస్సై శివ బసవరాజు కార్యక్రమంల మద్రిపూడి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జనార్ధన్‌ను కలిసిన ఒంగోలు ట్రాఫిక్ సీఐ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 11)

ఒంగోలు నగర ట్రాఫిక్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాండురంగారావు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వర్తించి, ఒంగోలు ప్రజల మన్ననలు పొందాలని సీఐకు సూచించారు.



# వన్ ఓల్డ్‌లో పెట్టుబడి పెట్టండి రెండింతలు ఆదాయం పొందండి

## అట్టహాసంగా ఫేజ్ 3 ప్రారంభం

## విజయవంతమైన కస్టమర్స్ గెట్ టూ గెదర్

## గ్రీన్ హోమ్స్ మార్కెటింగ్ డైరెక్టర్ వెంపులూరి భాస్కర్ గౌడ్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 11)

రాష్ట్రంలోనే అతిపెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ అయిన గ్రీన్ హోమ్స్ ఫార్మ్స్ అండ్ రిసార్ట్స్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరవాసుల కోసం బురాన్ పూర్‌లో 67 ఎకరాల్లో వన్ వరల్డ్ వెంచర్ ను అత్యాధునిక వసతులతో తీసుకొని వచ్చి అనతి కాలంలోనే ఎంతోమంది అభిమానం సంపాదించుకు న్నామని ఆ సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ వెంపులూరు భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. నెల్లూరు బురాన్ పూర్‌లో గ్రీన్ హోమ్స్ వెంచర్లో ఆదివారం ఖాతాదారులతో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ సంస్థ 25ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో అత్యున్నత ప్రమాణాలతో అగ్రస్థానంలో ఉందన్నారు. హైదరాబాద్, బెంగళూరు లాంటి మహా నగరాల్లో విల్లాస్ పాటు పెద్ద వెంచర్లను వేసి ప్రస్తుతం నెల్లూరులో ఏడాది క్రితం వన్ ఓల్డ్ వెంచర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఖాతాదారుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించిందని ప్రస్తుతం ఫేజ్ 3ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ వెంచర్ లో 25,30,33,43,50 అంకణాల ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు భాస్కర్ గౌడ్ ఫోన్ నెంబర్ 98499 88932ను సంప్రదించాలని కోరారు. వన్ ఓల్డ్ ఫేజ్ 3 సందర్భంగా నిర్వహించిన గెట్ టు గెదర్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఖాతాదారులు వచ్చి విజయవంతం చేశారు.

# యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ చెన్నయ్య

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 11)

రైలు పట్టాల పై పడుకున్న ఓ యువకుడి ప్రాణాలను కానిస్టేబుల్ చెన్నయ్య కాపాడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నెల్లూరు నగరానికి చెందిన 30 సంవత్సరాలు వయసు గల ఒక యువకుడు ఇంట్లో వాళ్ళ నాన్న మందలించాడని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవాలని పెన్నా తీరాన గల రైలు పట్టాల పై పడుకొని ఉన్నాడు. నార్త్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న పి చెన్నయ్య రోజు వారి విధులలో భాగంగా పెన్నా సౌత్ చెక్ పోస్ట్ దగ్గర విధులు నిర్వర్తిస్తూ రైలు పట్టాలపై పడుకున్న యువకుడిని గమనించి పరుగు, పరుగున వెళ్లి ఆ యువకుడిని కాపాడాడు. ఇది గమనించిన స్థానికులు వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ చెన్నయ్యను అభినందించారు.

# తవ్వ వారి జన్మదిన వేడుకలో వైసిపి ఇన్చార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 11)

మండలంలోని రేగిచెట్లపల్లికి చెందిన వైసిపి నాయకులు తవ్వ విద్యాసాగర్‌రెడ్డి తమ్ముడు తవ్వ కృష్ణారెడ్డి, సౌమ్యరెడ్డిల కుమారులు వేదాంత, విశాంత్‌ల మొదటి పుట్టినరోజు వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, పామూరు మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడి మాసం గ్రామోత్సవం





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, ఆగస్టు 11)

బహుదూరుపేట శ్రీ శ్రీ, నల్ల గంగమ్మ గుడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు కంటా రమేష్ ఆధ్వర్యంలో ఆడి మాసం గ్రామోత్సవ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మ వారి కృపాలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షులు జి విజయకుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్‌లు విచ్చేసి మొక్కులు తీర్చుకుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మందల రామ్మూర్తి, కొట్టే అనిల్, ఆర్ముగం, వివేక్, మహేష్, యంపి శ్రీనివాసులు, రాకేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపాడు జీవీఎస్ఎం జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ

### హాజరుకానున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 11)**
ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం 11 గంటలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్లు విద్యార్థులకు పంపిణీ చేసేందుకు దాతల సహకారంతో నడుస్తున్న ఉచిత మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవానికి కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరుకానున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మిత్రులు తల్లిదండ్రులు అందరికీ సాదర స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్ నగదు స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 11)**
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పీ రామరాజు, సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డబ్బులు కాంట్రాక్ట్ ఆది వారం బడుగులేరు గ్రామ శివారు ప్రాంతంలో మధ్యాహ్నం సుమారు మూడున్నర గంటల ప్రాంతంలో కనిగిరి ఎస్సై త్యాగరాజు తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న పదిమంది జూదరులను పట్టుకుని వారి నుంచి పేక ముక్కలు రూ.85,670ల నగదును స్వాధీనం చేసు కుని, అనంతరం వారిని అరెస్టు చేశారు. గ్రామాల్లో పేకాట, కోడి పందాలు,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి పోలీసులు తెలిపారు. పేకాటకు తెలియపరిచిన వారు అటువంటి వారి వివరాలను కనిగిరి పోలీసు వారికి తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# బస్సులో పోగొట్టుకున్న సెల్ ఫోన్

### నగదు, డాక్యుమెంట్స్ అప్పగింత



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 11)**
కనిగిరి డిపోకు సంబంధించిన బస్సులో పామూరు నుంచి వంగపాడు అడ్డరోడ్డుకి బస్సులో ప్రయాణించిన ప్రభాకర్ అను ప్రయాణికుడు అడ్డరోడ్డు లో దిగి వెళ్లిపోయారు. బస్సు కనిగిరి వచ్చి గ్యారేజ్ వెళుతున్నపుడు సెక్యూరిటీ పాయింట్‌లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఎస్.కొండయ్య బస్సును తనిఖీ చేయుచుండగా ప్రయాణికుల సీట్ల మధ్యలో పాడియున్న సెల్‌ఫోన్, ఒక కవర్‌ను గమనించి వాటిని పరిశీలించగా ఫోన్ నెంబర్ దొరికింది. వెంటనే హెడ్ కానిస్టేబుల్ కొండయ్య ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకుని సెక్యూరిటీ పాయింట్లో సెల్‌ఫోను, రూ.510ల నగదు, ఆధార్ కార్డులు, ఎటి ఎం కార్డులు, బ్యాక్ పుస్తకాలను భద్రపరచగా ఆదివారం ప్రభాకర్ డిపో వద్దకు వచ్చి బస్సు వివరాలు టిక్కెట్ వివరాలు తెలియపరచగా హెడ్ కానిస్టేబుల్ ఎస్.కొండయ్య సెల్ ఫోన్, నగదు, డాక్యుమెంట్స్ ను అప్పగించారు. విలువైన వస్తువులు తిరిగి అప్పగించినందుకు ప్రభాకర్ డిపో మేనేజర్‌కు, హెడ్ కానిస్టేబుల్‌కు, ఆర్టీసీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమే

## మున్సిపల్ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 11)**
మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం ముఖ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పట్టణంలోని ఎస్.కె.ఆర్ మానసిక దివ్యాంగుల పాఠశాల నందు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె భరత్ చంద్ర నేతృత్వంలో కనిగిరి మండల సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్సా (మానసిక రోగులు, మానసిక దివ్యాంగులు) పథకం 2015 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ మాట్లాడుతూ మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేన్నైనా సాధించగలరని ఆరోగ్యం అంటే కేవలం శారీరక ఆరోగ్యమే కాదు మానసిక ఆరోగ్యము కూడా అవసరమని తెలిపారు. నేటి సమాజంలో చాలామందికి మానసిక ఆరోగ్యంపై అవగాహన ఉండడం లేదని దీని కారణంగా ప్రతి ఎనిమిది మందిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య స్వాస్థ్య కేంద్రాల ద్వారా ప్రాథమిక స్థాయిలోనే మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్ సేవలను అందిస్తుందని తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడే వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేశారని ఈ సేవలను ఉపయోగించుకోవడానికి ఎవరైనా 14416 నెంబర్ కు ఫోన్ చేసి ఉచితంగా సేవలు పొందవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017పై అవగాహన కలిగించారు. మానసిక దివ్యాంగులకు ప్రభుత్వం వారు అందిస్తున్న పథకాలు, సేవలపై అవగాహన కలిగించారు. ఎవరికైనా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందని యెడల వెంటనే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది డి.బాలాజీ, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానం

### స్కాలర్ షిప్‌లు తీసుకునే స్థాయి నుంచి ఇచ్చే స్థాయికి ఎదగాలి

### టోబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 11)**
విద్య ద్వారానే గౌడ సంఘీయుల బిడ్డలు ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని టోబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో ఆదివారం నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కోసూరు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల అభినంద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల అవుతున్న కల్లుగీత కార్మికుల పరిస్థితులు మాత్రం మారడం లేదన్నారు. విద్య తోనే సమాజంలో మార్పు సాధ్యమన్నారు. కల్లుగీత కార్మికులందరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిం చాలని పిలుపునిచ్చారు. నేడు స్కాలర్ షిప్ లు అందుకునే గౌడ విద్యార్థులు స్కాలర్షిప్పులు ఇచ్చే స్థాయికి జీవితంలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారుస్కాలర్ షిప్ లు ఇచ్చే స్థాయికి జీవితంలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు డైరీలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా నిరంతరం కష్టపడాలని సూచించారు. స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫ్ డైరెక్టర్ వెంపులూరు నాగూరు మస్తానయ్య మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా క్రమం తప్పకుండా దివంగత కోసూరు గోవిందయ్య గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెబ్ డిప్యూటీ కమిషనర్ తిరగా బత్తిన శ్రీనివాసరావు, మాజీ జెడ్పి టిసి నాయుడు రాంప్రసాద్, వి ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కుడుమల అశోక్ రావు, గవర్నమెంట్ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బడుగు కృష్ణమూర్తి, కోవూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ వెంకట చలపతి, రావుల లావణ్య గౌడ్, నడవడి ముత్యం గౌడ్, ఆలపాక శ్రీనివాసులు, ఉప్పాల రామకృష్ణయ్య, రాజా గౌడ్, చిన గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# పామూరు మానవత సంస్థ సమావేశం

### ఈ ఏడాది జరిగిన సేవా కార్యక్రమాలు, జమా ఖర్చుల పై సమీక్ష



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 11)**
పామూరు మానవత సమావేశం అధ్యక్షుడు పొలక తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామ చంద్రా రెడ్డి హాజరై సంస్థ ఆశయాల గురించి తెలిపారు. పామూరు మానవత సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్ర మాలు విచారించారు. ఇప్పటి వరకు దాదాపు వెయ్యి మందికి ఉచిత బాడి ఫ్రీజర్ బాక్స్‌లు అందిచామన్నారు. శాంతి రథం సేవలను 20 మంది ఉపయోగించుకున్నారని తెలిపారు. సంస్థ కన్వీనర్ వెండి దండి వెంకటేశ్వర రెడ్డి ఈ సంవత్సరంలో జరిగిన సేవా కార్యక్రమాలను జమా ఖర్చులను తెలిపారు. మానవత కేంద్ర కమిటీ సభ్యులు రాటల గోపి, జిల్లా అధ్యక్షులు సొమిసెట్టి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ కె.ఎల్లమందారెడ్డి, బైరెడ్డి జయారామి రెడ్డి, అంబటి కొండారెడ్డి, పాబోలు శివ, కాకు నాగేశ్వర రావు, పి.మాల్యాద్రి, ముక్కు తిరుపతి రెడ్డి, తదితర కార్యవర్గ సభ్యులు నూతన కార్యవర్గం మెడబలిమి ముసలయ్య అధ్యక్షులుగా ఎన్వీఆర్ బాబూ రావు, ప్రధాన కార్యదర్శి తోట రమేష్, ట్రెజరర్ బీఎస్ రంగారెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్‌కే భాషా మొహిద్దిన్, సహ కార్యదర్శి సేగు కృష్ణయ్య, ఈసీ ఎడ్యుకేషన్ ప్రమాణం చేశారు.

# ఘనంగా చాకిరాల మాడిశెట్టి వారి నిశ్చయ తాంబూలాల వేడుక

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 11)**
ఆదివారం అద్దంకి పట్టణంలో జరిగిన మాడిశెట్టి శ్రీనివాసులు కుమారుడు వెంకట నాగ సాయికుమార్, చాకిరాల శ్రీనివాసులు కుమార్తె అఖిల గాయత్రి నిశ్చయ తాంబూల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, పొదిలి యూనిట్ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, ఉపాధ్యక్షులు వరికుంట్ల వెంకటేశ్వర్లు,యూత్ కన్వీనర్ అనూష పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, చిన్న సుబ్బారావు, ప్రభాకర్, శ్రీనివాసులు, శివయ్య, వరికుంట్ల మల్లేశ్వరరావు, పట్నం హనుమంతరావు, చాకిరాల శేషగిరి, నలబోలు కోటేశ్వరరావు, వెంకటసుబ్బయ్య, బంకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని వధూవరులకు అభినందనలు తెలిపారు.



# వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి



## ట్రాఫిక్ సిఐ పాండురంగారావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 11)**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ యొక్క ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐగా బాధ్యతలు తీసుకున్న వై పాండురంగారావు ఒంగోలు పట్టణ ప్రజానీకానికి ఆయన పలు సూచనలు చేశారు. ఒంగోలు నగరంలోని త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలను, నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను, ఓవర్ స్పీడ్‌గా వెళ్తున్న ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, అలాగే వాహనదారుల యొక్క లైసెన్స్‌లను తనిఖీ చేసి, లైసెన్స్ లేని వారికి, నెంబర్ ప్లేట్స్ లేని వాహనదారులకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, త్రిబుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ వాహనాలు వలన చాలా ఎక్కువ ప్రమాదాలు జరుగుతు న్నాయని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్సులు తీసుకోవాలని సూచించారు. ఆటోలు విధిగా పోలీస్ ఐడెంటిఫికేషన్ నెంబర్ కలిగి ఉండాలన్నారు.

ప్రధాన రోడ్లపై ఆవులు పడుకోవడంతో వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని, పశువుల యజమానులు అవులు రోడ్లపై తిరగకుండా చూడాలన్నారు. వాహనాల నెంబర్ ప్లేట్లు యంవీ యాక్ట్ నిబంధనల ప్రకారం ఉండాలని, భయంకరమైన సౌండ్స్ వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్‌లు, సైరన్స్ అమర్చి శబ్ద కాలుష్యం సృష్టించడమే కాకుండా ఇతర వాహనదారులు, ప్రజలకు అసౌకర్యాన్ని, భయాన్ని కల్గిస్తే చర్యలు తప్పవని, సైలెన్సర్ అమ్మే వాళ్ళ పైన బిగించే మెకానిక్‌లపైన కూడా చర్యలు తీసుకుంటామని, అతి వేగం, మద్యం సేవించి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు హాని కలిగించవద్దని సూచించారు. పట్టణ ప్రజలందరూ ట్రాఫిక్ విషయంలో రూల్స్ , రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని తెలిపారు.

# కంటి చూపును నిర్లక్ష్యం చేయవద్దు

## శంకర నేత్రాలయా ప్రతినిధి వెంకటముని



**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 11)**

కంటిచూపును నిర్లక్ష్యం చేయడం తగదని శంకర నేత్రాలయా ప్రతినిధి వెంకటముని సూచించారు. డైనమిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండలం, సంతవేలూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉచిత కంటివైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ కంటికి సంబంధించి అన్ని రకాల పరీక్షలను, శస్త్ర చికిత్సలను తమ సంస్థ ఉచితంగానే చేస్తుందన్నారు. శస్త్ర చికిత్స చేయాల్సిన వారికి రాకపోకల ఖర్చులను కూడా తామే భరిస్తామన్నారు. ఆంధత్వాన్ని పూర్తిగా నిర్మూలించాలని తాము చేస్తున్న సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద స్పాన్సర్ రాజేంద్ర, యోగా గురు సురేష్ నాయుడు, స్థానిక టీడీపీ నాయకులు నంద కిషోర్, చలపతి నాయుడు, బాబురెడ్డి, బాలయ్య, డైనమిక్ ప్రతినిధులు బాలకృష్ణ, రామసుబ్బయ్య, మాడస్వామి, సురేష్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న సీఐ వీర సోమయ్యను సత్కరించిన గిద్దలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 11)**

గిద్దలూరు అర్బన్ సీఐగా ఎన్నికల విధుల నిమిత్తం గిద్దలూరు వచ్చిన సీఐ వైవీ సోమయ్య. ఎన్నికల విధులు సమర్ధ వంతంగా నిర్వహించి మండల ప్రజల మన్ననలు పొందారు. సమస్యలపై వచ్చిన వారికి చట్టపరమైన న్యాయం అందేలా కృషి చేస్తున్నారని గిద్దలూరు ప్రజలు అభినందిస్తున్నారు. సౌమ్యుడు, మృధుస్వభావి అయిన ఇలాంటి సీఐ గిద్దలూరుకు రావడం అదృష్టంగా భావిస్తున్నామని గిద్దలూరు మండల ప్రజలు కొనియాడుతున్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు బదిలీ పై వెళుతున్న సీఐ సోమయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో సత్కరించారు. అలాగే రాధాకృష్ణుల ప్రతిమను తమ గుర్తుగా బహూకరించి సీఐ పట్ల ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు టీడీపీ నాయకులు బిల్లా రమేష్, షాహెన్షా వలి, లొక్కు రమేష్, పందీటి రజనీ కుమార్, గుర్రం దానియెల్, మండ్ల శ్రీనివాసులు, కడియం శేషగిరి, సాంబ, తదితరులు పాల్గొన్నారు.

# ముగింపు దశకు చేరుకున్న జాతీయ జెండా పనులు




**(షణ్ముఖ వెలుగు, కావలి, ఆగస్టు 11)**

కావలి పట్టణానికి ఒక గుర్తింపు తీసుకురావాలని, ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా, ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్, మహనీయుల చిత్రపటాలు, తదితర పనులన్నీ ముగింపు దశకు చేరుకున్నాయి. ఎమ్మెల్యే స్వీయ పర్యవేక్షణలో సొంత నిధులతో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఆగష్టు 15వ తేదిన ప్రారంభానికి నోచుకోనుండటంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడైతే అమృత్ పథకం పైలాన్ గత వైసీపీ ప్రభుత్వంలో రాత్రికి రాత్రి ధ్వంసం అయినదో అక్కడే జాతీయ జెండా 100 అడుగుల ఎత్తులో నిలబెట్టి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కావలి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నారు.

# కుంఫూ, కరాటే పోటీల్లో పొదిలి విద్యార్థుల ప్రతిభ




**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, ఆగస్టు 11)**

విజయవాడలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కుంఫూ, కరాటే పోటీల్లో పొదిలి విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. కరాటే మాస్టర్ కఠారి చిన్నరాజు వద్ద శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు పలు విభాగాల్లో కట్టాస్, స్పారింగ్లో బంగారు, రజత పతకాలు సాధించారు. స్పారింగ్లో పలు వయస్సుల విభాగాల్లో చిట్టెం షాలూమ్, జోయల్ జశ్వంత్, షేక్ సూఫియా, కరీనా, సుమయా, కట్టాస్లో హన్విక, శ్రీవాత్సల్య, వశిష్ఠ, సీహెచ్ షాలూమ్, వాజితారెడ్డి, షేక్ షాజియా, అబ్దుల్ షహీద్, రాకేష్, మధువిశ్వనాధ్, శశివర్ధన్, చైత్ర బంగారు పతకాలు సాధించారు. కరాటే మాస్టర్ కఠారి చిన్నరాజును నిర్వాహకులు పి.మురళీక్రిష్ణంరాజు, బి వెంకట్, పి నాయబ్ రసూల్, ఎస్కె దరియావలిలు ఘనంగా సన్మానించారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన విద్యా కమిటీ చైర్మన్లు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 11)**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కొమరోలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ సుభాని, వైస్ చైర్మన్ కొమరోలు లక్ష్మి, రెడ్డిచెర్ల గ్రామ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ రఫీ, మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువా వేసి ఘనంగా సన్మానించారు. విద్యా కమిటీ చైర్మన్లుగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, వీరంరెడ్డి కృష్ణ మోహన్ రెడ్డి, ముత్తుముల మల్లిఖార్జున రెడ్డి, శివరామి రెడ్డి, అక్కలరెడ్డి మోహన్ రెడ్డి హుస్సేన్ బేగ్, సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్, ప్రధాన కార్యదర్శి బైర శ్రీనివాస్‌లకు సన్మానం




**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, ఆగస్టు 11)**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం దళిత మోర్చ కోస్టల్ ఆంధ్ర జోన్ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్, ప్రధాన కార్యదర్శి బైర శ్రీనివాస్‌లకు చేజర్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కామంచి భద్రయ్య, దళిత మోర్చ మండల అధ్యక్షుడు యల్లంటి శ్రీనివాసులు, దళిత మోర్చా సీనియర్ నాయకులు పొట్టేల కోటేశ్వర రావు, కొమ్మల ప్రసాద్ పాల్గొని శాలువా కప్పి సన్మానించారు.

# మాదిగల విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

## కనిగిరి ఎమ్మార్పీఎస్ కో ఇన్‌ఛార్జి జేపీ రాజు మాదిగ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 11)**

మాదిగ బిడ్డలకు బంగారు భవిషత్‌కు బాటలు వేసిన మంద కృష్ణమాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి హైదారాబాద్‌కి ఈ నెల 13 వ తేదిన వస్తున్న మంద కృష్ణమాదిగకు ఘన స్వాగతం పలకడానికి, ఈ సందర్బంగా జరిగే విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయడం కోసం సి ఎస్ పురం మండలంలోని పలు గ్రామాల్లో ఈ రోజు ఉదయం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కనిగిరి కో-ఇన్చార్జ్ జేపి రాజు మాదిగ , మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బలబద్ర శ్రీను మాదిగ, ప్రచారం చేసి వారు మాట్లాడుతూ సిఎస్‌పురం మండలంలోని పలు గ్రామాల్లో నుంచి వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని లతో తప్పక రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలభద్ర రాంబాబు మాదిగ, బలబద్ర ఆదామ్ మాదిగ, బక్క జోసెఫ్ మాదిగ, మామిడి విజయ రత్నం మాదిగ , మామిడి ప్రభుదాస్ మాదిగ, మాదిగలు, గ్రామస్థులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com